

# ఒకేసారి 8 వేల మహిళా సంఘాల భవనాలకు శంకుస్థాపన

- దేశంలోనే సంచలన నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** హైదరాబాద్ సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో 8 వేల స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమం.. ప్రసంగాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, డీఆర్డీవో గీత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ

మిగతా 2లో..


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం । 26 । మే । 2026



# ఉత్తమ ప్రతిభతో ఉజ్వల భవిత

ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం
కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :**
ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం అని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. ఆడపిల్లలు మంచిగా చదువుకుని తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని సమాజంలో పేరు తెచ్చుకోవాలని సూచించారు.

సోమవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గత 15 రోజులుగా కొనసాగిన సమ్మర్ స్పార్క్ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రైబల్ పెయింటింగ్/ క్రాఫ్ట్, పిక్చర్ టాక్, యంగ్ ఒరేటెడ్ సోకేజ్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాస్ లలో జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శనలను కలెక్టర్ చూసి విద్యార్థినులను అభినందించారు. వారిలోని ప్రతిభ పాటవాలను పరీక్షించారు. రాష్ట్రస్థాయిలో కస్తూర్బా విద్యార్థులు ఇంటర్మీడియట్లో

మిగతా 2లో..



# ప్రతి మహిళకు సమృద్ధి పోషకాహారం

- కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం అర్హులైన ప్రతి మహిళకు, చిన్నారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. మహిళలు, గర్భిణీలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవరుచు కోవాలని సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో 99 రోజుల

మిగతా 2లో..

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



- మంత్రి కొండా సురేఖ
- పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిత
- మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:**
అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావర ణంలో అనూహ్య మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ. 1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య

మిగతా 2లో..



# తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు

- ఫుడ్ మేళాను ప్రారంభించిన కలెక్టర్
- మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టిజిఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో అమృతవనం, హరితవనం పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా నైట్ స్టే సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం






అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు.

సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణ ఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకేసారి 8 వేల మహిళా సంఘాల భవనాలకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

స్వరూప రాణి, మహిళా సంఘాల ప్రతినిధులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు సీతక్క శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, మహిళలను ఆర్థికంగా నిలబెట్టే అద్భుతమైన కార్యక్రమం ఇది అని సీఎం పేర్కొన్నారు. ఒకేసారి 8 వేల మహిళా సంఘాల భవనాలకు

శంకుస్థాపన చేయడం దేశంలోనే సంచలన నిర్ణయమని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, మహిళల అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం అవుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని, ఇప్పటి వరకు ఈ పథకం కోసం రూ. 10 వేల కోట్లను ఆర్టీసీకి చెల్లించామని సీఎం తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణాన్ని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించినా, మహిళా అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధి అనే భావనతో ప్రభుత్వం ముందుకు సాగిందని చెప్పారు. మహిళలను బస్సుల యజమానులుగా చేయాలనే ఉద్దేశంతో వెయ్యి బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే విధానం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జూన్ 5న పరేడ్ గ్రౌండ్‌లో 553 బస్సులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాలను ఆర్థిక రంగంలో మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. 1000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను మహిళా సంఘాలతో ఏర్పాటు చేస్తున్నామని, పెట్రోల్ బంకుల నిర్వహణలో కూడా మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయనున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

బ్యాంక్ లింకేజ్ రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నామని, ఇప్పటి వరకు రూ. 60 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 1,390 కోట్లు చెల్లించిందని వెల్లడించారు. మహిళలు తీసుకున్న ప్రతి రూపాయిని నిజాయితీగా తిరిగి చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గోదాములు, లాజిస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. అవసరమైతే 100 ఎకరాల వరకు భూములు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మహిళా సంఘాలే వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మహిళా శక్తి సూపర్ బజార్లను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేయాలని, వాటిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుందని సీఎం తెలిపారు. డీమార్ట్, బిగ్ బజార్ కంటే మెరుగ్గా మహిళా శక్తి సూపర్ బజార్లు ఉండాలని ఆకాంక్షించారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



# ప్రతి మహిళకు సమృద్ధి పోషకాహారం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రారంభించారు. స్టాల్స్‌లో ప్రదర్శించిన అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పోషకాహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్‌కు వచ్చిన ఒక బాలింత మహిళకు కలెక్టర్ స్వయంగా రాగిజావ అందించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. మహిళా సంక్షేమం, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మహిళా వారోత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత ఆహార పదార్థాలు మరియు పోషకాహార వంటకాలు ప్రదర్శించబడినవి. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో మండల స్థాయిలో తల్లులు, తండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు.

గర్భిణీలు మరియు బాలింతలకు గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు.

కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, సిపిడిఓలు లావణ్య,నిర్మల, మమత, శ్రీదేవి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభతో ఉజ్వల భవిత

(మొదటి పేజీ తరువాయి)

మంచి ప్రతిభ చాటారని ఆమె తెలిపారు. జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి ఫలితాలలోను వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. వాస్తవానికి వేసవి సెలవులు విద్యార్థులకు ఎంతో ముఖ్యమని, కానీ ఆ సెలవులను ఇలాంటి క్యాంప్‌లలో సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఎంతో గొప్ప స్థాయికి ఎదగవచ్చని కలెక్టర్ తెలిపారు. మంచి కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థినులు భవిష్యత్తులో మెరుగైన శిక్షణ పొందితే ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించవచ్చునీ ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈవో గోవింద రాజులు, డీసీడిఓ సంగీత, ఎంఈవో బాలాజీ, సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, ఆ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొండపాక, అక్షిత ప్రతినిధి:**
సిద్ధిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని మార్పడగ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వతరగతి 2010-2011 సంవత్సరానికి చెందిన విద్యార్థులు అందరూ ఒకే వేదిక మీద మళ్ళీ కలుసుకొని ఆత్మీయ



సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు అందరూ ఆత్మీయగా ఒకరినొకరు పలకరించుకొని పాఠశాలలో జరిగిన పాత జ్ఞాప కాలను నెమరు వేసుకోవడం జరిగింది. ఈసందర్భంగా పూర్వ విద్యా ర్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2010-2011 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీఆర్ఎస్ ఏర్పాటు

### గ్రామ గ్రామాన పార్టీ జెండా గద్దెల నిర్మాణం

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

### తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జి నరేష్ నేత..

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:**
కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను మోసం చేశాయని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అబ్జర్వర్ అభిలాష్ గౌడ్ అన్నారు..

భూపాలపల్లి జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యలు, ప్రభుత్వాల వైఫల్యాలపై టీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు...

భూపాలపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేతలతో కలిసి రాష్ట్ర అబ్జర్వర్ అభిలాష్ గౌడ్ పర్యటించారు...అనంతరం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రక్షణ సేన నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా రాష్ట్ర అబ్జర్వర్ అభిలాష్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జిగా నూతనంగా ఎన్నికైన నరేష్ నేత మీడియాతో మాట్లాడారు..కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు




ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో 70 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగలేదని, ప్రజలు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు...

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)పార్టీ ఏర్పాటైందన్నారు..పార్టీ ఆవిర్భావం రోజున ప్రకటించిన "పంచజన్యం"తోనే మా పార్టీ విధానాలు ఏంటో ప్రజలకు అర్థమయ్యి ఉంటుందన్నారు... ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీఆర్ఎస్ కృషి చేస్తుందని వారు తెలిపారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడమే తమ లక్ష్యమన్నారు.

ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ జెండా గద్దెల నిర్మాణం, "పంచజన్యం" ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ అజయ్ రెడ్డి, వినోద్ కుమార్,లడ్డు,చుక్క రాజు, విగ్నేష్,సన్నీ తదితరులు పాల్గొన్నారు..




## ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో మహిళా సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ జిందం కళా చక్రపాణి

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంక్షేమ వారోత్సవాల ప్రారం భోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ వారోత్సవాలు నేటి నుండి నిర్వహించుకోవడం జరుగుతుంది అని అన్నారు.

ఈ వారోత్సవాలలో భాగంగా పౌష్టిక ఆహారం యొక్క ప్రాముఖ్యతను, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, వయోవృద్ధుల సంరక్షణ, అంగన్వాడి బడిబాట కార్యక్రమాలు నిర్వహించ బడతాయని అన్నారు.

ప్రతి ఇంటికి ఆడవారు వెన్నెముక లాంటి వారిని ఒకవేళ ఆడవారు ఏదైనా కారణంతో ఒక్కరోజు పని చేయలేకపోయినా ఆ ఇల్లు అస్తవ్యస్తంగా తయారవుతుందని కుటుంబ సంరక్షణలో ఆడవారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. వారు తెలియకుండానే పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని దానివల్ల వారు మానసికంగా శారీరకంగా అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుంది అన్నారు.అందువల్ల వారు మొలకలు ఆకుకూరలు పప్పు దినుసులు గుడ్లు వంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ కుటుంబంలో పిల్లలకు కూడా పౌష్టిక ఆహారాన్ని తినడం మన సాంప్రదాయక వంటలను అలవాటు చేయడం వంటివి చేస్తూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలి అన్నారు.

అలాగే పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పంపించడం ద్వారా వారికి పౌష్టిక ఆహారం వారిలో సృజనాత్మకత పెంపొందించిన వారం అవుతామని అంగన్వాడీ టీచర్లు ఆయాలు కృషి వెనకట్టలేనిదని అన్నారు.

మహిళలు వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం వారు కల్పిస్తున్న ఆరోగ్య లక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాల మేరకు నడుచుకోవాలని వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష అని అన్నారు.

అనంతరం పౌష్టికాహారం విశిష్టతను తెలియజేసేలా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజినీ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యం ,కౌన్సిలర్ సభ్యులు కూర భాగ్యలక్ష్మి దేవరాజు , మెప్మా ఏవో ఫసహత్ అలీ బెగ్, వైద్యాధికారులు మెప్మా సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## వైద్య సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు

### నిర్మల్ స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు 'జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్-2026'

**నిర్మల్, అక్షిత బ్యూరో:**
నిర్మల్ జిల్లా వైద్య రంగానికి మరో గౌరవం దక్కింది. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించిన నిర్మల్ పట్టణంలోని ప్రముఖ ఆసుపత్రి స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రతిష్టాత్మక "జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్-2026"ను అందుకుంది. ఆసుపత్రి అధినేతలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ స్వప్న - డాక్టర్ శశికాంత్ ఈ అవార్డును స్వీకరించారు.

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న రాడిసన్ బ్లూ హోటల్‌లో శనివారం వైభవంగా నిర్వహించిన "హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026" కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, మెరుగైన వైద్య ప్రమాణాలతో సేవలందిస్తున్నందుకు గాను స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరుకాగా, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ ఎస్. భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన వైద్య నిపుణులు, ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ స్వప్న, డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న తమ కృషికి ఈ అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో నిర్మల్ జిల్లా ప్రజలకు ఇంకా




మెరుగైన వైద్య సదుపాయాలు, ఆధునిక చికిత్సలను అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక అవార్డు రావడం పట్ల నిర్మల్ జిల్లా వైద్య వర్గాలు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ స్వప్న - డాక్టర్ శశికాంత్‌లకు అభినందనలు తెలిపారు.





## నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రి జూపల్లి
# ఆకస్మిక రైస్ మిల్లుల తనిఖీలు

**తాలు, తరుగు పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్లు, చందుబట్ల మండలంలోని శ్రీ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్‌లో మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలన. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియపై మంత్రి తీశారు. రోజుల తరబడి ధాన్యం అన్‌లోడ్ చేయకుండా లారీలను నిలిపివేయడంపై మిల్లు యాజమాన్యాలపై మంత్రి ఆగ్రహం. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి జూపల్లి వార్నింగ్ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పేరుకుపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్న మంత్రి. రోజుల తరబడి లారీల్లోనే ధాన్యం ఉండటంపై మిల్లు యజమానుల తీరుపై మంత్రి మండిపడ్డారు. రైతులకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. రైస్ మిల్లులు, గోదాముల వద్ద ప్రతి లారీ అన్‌లోడ్ అయ్యేలా పర్యవేక్షించాలని ఎస్పీకి మంత్రి ఆదేశాలు జరిచేశారు. మిల్లులు, గోదాముల వద్ద పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా, వెంటనే మిల్లులకు తరలించి అన్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## సిర్పల్లి తండా-3లో మాజీ ఎంపీడబ్ల్యూ
# కార్మికుడికి బకాయి వేతనాల చెల్లింపు

**చెక్కు అందజేసిన సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు**



**నిర్మల్ అక్షిత బ్యూరో:** కుభీర్ మండలం ఫకీర్ నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సిర్పల్లి తండా-3లో పాత ఎంపీడబ్ల్యూ కార్మికుడు రాథోడ్ రఘునాథ్‌కు బకాయి వేతనాలను చెక్కు రూపంలో అందజేశారు. గ్రామ సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, వార్డు సభ్యుడు రాథోడ్ గణేష్‌తో పాటు సిర్పల్లి తండా-3 గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ, కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించడం అభినందనీయమని పేర్కొన్నారు. సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్ మాట్లాడుతూ గ్రామంలో పనిచేసిన కార్మికుల హక్కులను కాపాడటం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

# 8వ వార్డులో హనుమాన్ దేవాలయం అభివృద్ధి పనులను ప్రారంభించిన నాయకులు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి**



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో హనుమాన్ దేవాలయం అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల ఆదివృద్ధిని దృష్టి లో పెట్టుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా కౌన్సిలర్ల ప్రతి పాదనల మేరకు 39 వార్డులలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం కోసం ప్రతి వార్డుకు మూడు లక్షల రూపాయల చొప్పున జనరల్ ఫండ్ నిధులను కేటాయించుకోగా అందులో భాగంగా స్థానిక 8 వ వార్డు లో హనుమాన్ దేవాలయంలో అభివృద్ధి పనులను 3 లక్షల రూపాయల నిధులతో శ్రీ హనుమాన్ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం కోసం భూమి పూజ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామి హనుమాన్ వారికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ, దొంతవేణి కళ్యాణి అశోక్ రావు, బుర్ర నారాయణ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, గెంట్యాల శ్రీనివాస్ సత్యనారాయణ, పెద్దూరు ఫాక్స్ చైర్మన్ జెల్ల కిషన్, బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డు అధ్యక్షులు మిడుదల దేవయ్య, 12వ వార్డు అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్, రమేష్ రావు, వార్డు పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## దుద్దెడలో లబ్ధిదారులకు
# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొండపాక, అక్షిత బ్యూరో:** కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్,మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్ యాదవ్ లబ్ధిదారుల వివరాలు.
1) మహమ్మద్ నస్రీన్ w/o అలీ హుస్సేన్....21000




2) బుచ్చిగారి మల్లయ్య - 18000, 3) పల్లె లక్ష్మి 14,500
4) రోడ్డ నాగలక్ష్మి 14000, 5) ఆత్కూరి దుర్గవ్వ 48000
6) గొడుగు నరసయ్య 5000, 7) కాటపాక సంపత్ 9500
8) ఐరేని శ్వేత 16000

రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దుద్దెడ ఉపసర్పంచ్ పల్లె జానకి యాదగిరి, రాంపల్లి ఉపసర్పంచ్ ఆత్కూరి సుధాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోమల ఎల్లం, ఎర్రబోయిన కనకయ్య, వార్డు సభ్యులు కందుగుల కరుణాకర్, యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు బాధ్యత
# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే


**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ల జాతీయ సమావేశంలో డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కాంగ్రెస్సేతర రాష్ట్రాల్లో దళితులకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, ఆ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలోని ఇందిరా భవన్ లో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్ అధ్యక్షతన జరిగిన దక్షిణాది రాష్ట్రాల పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్ పర్సన్ల జాతీయస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఎస్సీలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలను కొన్ని రాష్ట్రాల్లో, ముఖ్యంగా కాంగ్రెస్సేతర రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల దళితులకు అన్యాయం




జరుగుతున్నదని, ఈ దృష్ట్యా ఆయా పథకాల అమలు బాధ్యత నూటికి నూరు పాళ్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మూల సూత్రాలని ఆయన గుర్తుచేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ నాయకులు కీలక పాత్ర పోషించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఎస్సీ సెల్‌ను గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్.టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా
# గుగులోతు శ్రీకాంత్ నాయక్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ ఎస్ టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఈసందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తిరిగి రెండోసారి బాధ్య తలు అప్పగించడానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఎస్టి మోర్చా బలోపేతానికి, బిజెపి విధానాలను, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకా లను గిరిజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడానికి డానికి శాయ శక్తుల కృషి చేస్తానని శ్రీకాంత్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా
# ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి**



**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:**

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని భూపాల పల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని భూపాలపల్లి ప్రజలకు ఎస్సై కొన్ని ముఖ్య సూచనలు చేశారు..ప్రస్తుత ఎండల తీవ్రత వలన అగ్రి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున భూపాలపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు అప్రమత్తంగా ఉండాలన్నారు..

గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు ముందు భాగంలో బ్లేడ్ అమర్చుకొని సిద్ధంగా ఉండాలన్నారు.. వాటర్ ట్యాంకర్ల లో ఎల్లప్పుడూ నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఎస్ఐ పేర్కొన్నారు..ఆపద సమ యంలో ఒక గ్రామ పంచాయతీకి మరో గ్రామ పంచాయతీ ఆసరాగా ఉండాలని కోరారు. అత్యవసర సమయాలలో ఫైర్ సర్వీస్ ,పోలీస్ సేవ లను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

## కూరగాయల మార్కెట్
# సమస్యకు శాశ్వత పరిష్కారం

**- ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్**

**వరంగల్, అక్షిత బ్యూరో:** కాజీపేట పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ సుందర్ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన కాజీపేట వాసులు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి



కూరగాయల మార్కెట్ సమస్యలను సిఐకి తెలియజేశారు. సాను కూలంగా స్పందించి దీనికి శాశ్వత పరిష్కారాన్ని కలగజేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంటి కుమార్, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ అధ్యక్షులు నిషాని బిక్షపతి, ఏసు, కుమార్, రఘు, విజయ్, స్వరూప ,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుడా జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**-కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు**

**-సంక్షేమ పథకాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు**

**-జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు**

**-మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు**

**-ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**-సుడా జిల్లా గ్రంధాలయ చైర్మన్ లకు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆది వారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి రాందాస్ నాయక్ కూనంనేని సాంబశివరావులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లా డుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని ముఖ్యంగా ఖమ్మం సూర్యాపేట జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు.సుడా జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు.

2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించుకున్నామని గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం మహిళా కమిటీలు మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు.

మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు



చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు.పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు.జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు.

గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు.నిబద్ధత నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు.ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

డిప్యూటీ సీఎం మంత్రి ఖమ్మం ఎంపీ సుడా చైర్మన్ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ జాతరలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** అడవిదేవులపల్లిలో జరుగుతున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా డాగ్స్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.జాతర ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై పోలీసులు నిఘా ఉంచి విస్తృతంగా తనిఖీలు



చేపట్టినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.గ్రామ ప్రజలు,భక్తులు శాంతియుత వాతావరణంలో జాతర నిర్వహించు కునేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని సూచించారు.

**అధికారులతో సమీక్ష..**

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు**



## యాతాలకుంట టన్నెల్ పనులను

# పరిశీలించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని యాతాలకుంట గ్రామం వద్ద కొనసాగుతున్న టన్నెల్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా టన్నెల్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

యాతాలకుంట ప్రాంతంలో జరుగుతున్న ఈ టన్నెల్ నిర్మాణం పూర్తయితే పరిసర ప్రాంతాల్లో సాగునీటి సదుపాయాలు మెరుగుపడటంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం భారీ స్థాయిలో సాగునీటి ప్రాజెక్టులను అమలు చేస్తోందని చెప్పారు.

పనుల పరిశీలన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడి ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. టన్నెల్ పనుల్లో ఉపయోగిస్తున్న సామాగ్రి నాణ్యతను పరిశీలించి, అవసరమైన చోట ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జారే ఆదినారాయణ పాల్గొని ప్రాంత ప్రజల సమస్యలు, సాగునీటి అవసరాలు, అభివృద్ధి పనుల ప్రాధాన్యతపై మంత్రికి వివరించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు సానుకూలంగా స్వాగతిస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులు మంత్రి పర్యటన సందర్భంగా టన్నెల్ నిర్మాణ పనుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన దశలు, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై నివేదిక సమర్పించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా అదనపు యంత్రాంగాన్ని వినియోగిస్తున్నామని అధికారులు తెలిపారు. పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, రైతులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. సాగునీటి సదుపాయాలు మెరుగుపడితే వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు కొత్త ఊపునిస్తాయని ప్రజలు పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులు, ఇరిగేషన్ శాఖఅధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# భైంసా టౌన్ పోలీసుల చాకచక్యం

### ద్విచక్ర వాహనాల చోరీ కేసు చేదన

### ఇద్దరు బాధితులకు వాహనాల రికవరీ

**భైంసా,అక్షిత న్యూస్:** నిర్మల్ జిల్లా భైంసా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ద్విచక్ర వాహనాల చోరీ కేసును భైంసా టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ మేరకు సోమవారం పోలీసులు వివరాలను వెల్లడించారు.

తేదీ 21-05-2026న భైంసా పట్టణంలోని ఆటోనగర్ ప్రాంతంలో రెండు వేర్వేరు ప్రదేశాల్లో పార్క్ చేసిన రెండు మోటార్ సైకిళ్లు గుర్తుతెలియని వ్యక్తులచే చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదుల మేరకు భైంసా టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలను విశ్లేషిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలో నిర్వహించిన వాహన తనిఖీల సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా, రెండు మోటార్ సైకిళ్లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు.





అరెస్టు చేసిన నిందితుడు గుండేవాడ్ రాజు, తండ్రి లక్ష్మణ్, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా బోకార్ తాలూకా బుర్భుషం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. విచారణలో నిందితుడు మద్యం అలవాటుకు బానిసై డబ్బుల అవసరంతో పాటు కుటుంబ సమస్యల కారణంగా ఈ నేరాలకు పాల్పడినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్ ప్రాంతంలో కూడా వాహన చోరీ ప్రయత్నంలో పట్టుబడి కేసు నమోదైనట్లు వెల్లడైంది. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన పల్సర్ ఎన్150, ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల మొత్తం విలువ సుమారు రూ. 1.60 లక్షలుగా అంచనా వేశారు.

ఈ కేసును త్వరితగతిన ఛేదించిన భైంసా టౌన్ ఎస్సై టి.సాయి కుమార్, ఎస్ఐ నవనీత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ప్రమోద్ కుమార్, జైవంత్ రావు, వెంకటరమణ, బాలాజీ తదితరులను జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్ అభినందించారు. ప్రజలు తమ వాహనాలను భద్రత కలిగిన ప్రదేశాల్లో పార్క్ చేయడంతో పాటు సురక్షిత లాకింగ్ వ్యవస్థలను ఉపయోగించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.



## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో మహిళా వారోత్సవాలలో భాగంగా ఖిలా వరం గల్ మండలంలోని పుప్పాలగుట్ట పీహెచ్‌సీలో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం సందర్శించారు.

ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణితో కలిసి క్యాంపులో నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలను పరిశీలించారు. మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి మహిళ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించేలా స్క్రీనింగ్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు. మహిళలకు అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి రాజమణి,, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివ రావు, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే పేదవాడు

# ధనవంతుడు కాగలడు

### విశ్వశాంతి విద్యార్థికి మంత్రి తుమ్మల సత్కారం.

### యండి మహబూబ్ అర్ఫాజ్ అలీ చదువుకు చేయూతనిస్తా.

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పేదవారు సైతం ధన వంతులు కాగలరని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ పాలీసెట్-2026 ప్రవేశ పరీక్షలో 120/120



మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం (State 1st Rank) సాధించిన విశ్వశాంతి స్కూల్ (సత్తుపల్లి) విద్యార్థి మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సోమవారం ఘనంగా సత్కరించారు.

అతని వున్నత చదువుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు.

శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సత్తుపల్లి ప్రాంతం నుంచి తొలిసారిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం గర్వ కారణమని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, చదువు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి సత్తుపల్లి ఖ్యాతిని మరింత పెంచాలని అర్ఫాజ్‌కు సూచించారు.

ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, విద్యార్థి తండ్రి అఫ్జల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను తుమ్మల అభినందించారు.



# సిర్పల్లి తండా-3లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్**

**నిర్మల్ అక్షిత బ్యూరో:** కుభీర్ మండలం ఫకీర్ నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సిర్పల్లి తండా–3లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల సమక్షంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, తండాలో రహదారి సమస్య చాలా కాలంగా ఉన్నదని, సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని ఆనందం వ్యక్తం చేశారు. సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రతి తండాకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

# తీవ్ర ఎండలు వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లాలో తీవ్ర ఎండలు వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు



అవుతున్నందున ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలుబయటకు రావద్దని సూచించారు.

వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు మజ్జిగ కొబ్బరి నీరు నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని పుచ్చకాయ దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు టోపీ తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని పలుచటి లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.

భారీ భోజనాలు మద్యం కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం తలనొప్పి తల తిరగడం వాంతులు అలసట చెమట ఆగిపోవడం స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.


# చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నియామకాల ప్రక్రియలో అనుమానాలు

**పాత కాపులకే అవకాశాలు ఐతే కొత్త నోటిఫికేషన్ ఎందుకు**

**సర్టిఫికెట్ల వెరిఫికేషన్,నియమ నిబంధనలు పాటించడంలో అధికారుల ఫెయిల్**

**సంబంధిత శాఖ మంత్రి అనుచరులతో లాబీయింగ్ మొదలుపెట్టిన అనుయాయులు**

**తప్పుడు ధ్రువపత్రాలతో అనర్హులను చేరదీస్తే న్యాయపోరాటం చేస్తామన్న అభ్యర్థులు**




**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నియామకాలకు గాను 2025 జూలైలో నోటిఫికేషన్ విడుదల చేసింది. తాము నమ్ముకున్న వారు అప్లై చేయలేదని మరోసారి నోటిఫికేషన్ విడుదల చేస్తూ కాలం పెంచి మరో 15 రోజులు అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా ఆగస్టు 2025లో పూర్త యిన దరఖాస్తుల ప్రక్రియ ఇటీవల 2026లో అర్హులైన దరఖాస్తు దారులను సెలెక్ట్ చేసి పరీక్షలు నిర్వహించింది.

పరీక్షల అనంతరం ఫలితాలు విడుదల చేస్తూ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ హైదరాబాదులోనీ కమిషనర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయంలో 33 జిల్లాల అభ్యర్థులను సర్వీస్ సర్టిఫికెట్లు, విద్యార్హత సర్టిఫికెట్లు, పరిశీలన కోసం ప్రక్రియ మొదలు పెట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా గతంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీలో, జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యులుగా పనిచేసిన వారిని కంటిన్యూగా కొనసాగకూడదనే నిబంధన ఉండేది, అలాగే ఒక దశ గ్యాప్ అనంతరం మరల అప్లై చేసుకునేందుకు అవకాశం ఉండేది కానీ ఈసారి ప్రస్తుతం కమిటీలో ఆయా జిల్లాల్లో కొనసాగుతున్న వారిని సైతం పరీక్షలకు అనుమతించింది, సర్టిఫికెట్లు వెరిఫికేషన్కు అనుమతించింది. గతంలో ఉన్న రూల్స్ మార్చారా, లేదా అధికారుల అవగాహన లోపమా అర్థం కావడం లేదు, ప్రస్తుతం కమిటీలో ఉన్న వారిని మళ్లీ నియమించు కునేందుకు అవకాశం ఉన్నట్లయితే నోటిఫికేషన్ ఇవ్వడం ఎందుకు, ఈ పరీక్షల నిర్వహణ సర్టిఫికెట్ల నిర్వహణ ఈ సమయం వృధా కార్యాచరణ ఎందుకు చేస్తున్నట్లు రాష్ట్ర ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఉన్నది.

ఇదిలా ఉండగా ఇదివరకే కమిటీల్లో కొనసాగుతున్న వారు మరల పరీక్ష రాయడం వల్ల పూర్తిలోసుగులు వారికే తెలిసి కొత్తవారికి అవకాశాలు వచ్చే పరిస్థితులు ఉండవు, పైగా కమీషనరేట్ కార్యాలయంలో, జిల్లా కార్యాలయాల్లో వారికుండే సంబంధాలు వారి గత అనుభవాల దృష్ట్యా కొత్తవారికి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో కానీ, అధికారులతో ఉండే చనువుగాని ఉండదు ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి ములుగు ఎమ్మెల్యే సీతక్కతో మంతనాలు సాగిస్తున్నట్లు గుసగుసలు వారి సహాయకులతో రాష్ట్రంలో వారికుండే సంబంధాలతో రాష్ట్ర ఉన్నతాధికారులు, మంత్రి కార్యాలయం నుంచి ఆర్థిక, ఒప్పందాలు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో కొట్టొచ్చినట్లు కనబడుతున్నది, అన్ని అర్హతలు ఉన్న వారిని గుచ్చి గుచ్చి అడుగుతూ ఏ అర్హత లేక గత ప్రభుత్వంలో తెరాస ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రణాళికా సంఘం నేతలు, వారి బంధు వర్గాల ప్రోత్బలంతో కమిటీల్లో అర్హత సాధించిన వారు మరల ఈ ప్రభుత్వంలో కూడా మంత్రులను, ఉన్నతాధికారులను, అధికారం మారగానే పార్టీ మారిన నేతలను పట్టుకుని కుర్చీలు కాపాడుకునేం దుకు ఆర్థిక సదుపాట్లు చేస్తున్నారు.

దీనిపట్ల రిజల్ట్ పొందడంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో నిజమైన అభ్యర్థులకు నష్టం జరిగే అవకాశం ఉన్నది. సర్టిఫికెట్లను అనుభవ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లాలో బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, బాండెడ్ చైల్డ్ లేబర్, డ్రాప్ చిల్డ్రన్, సర్వ శిక్ష అభియాన్, పని ప్రాంతాల్లో పాఠశాల నిర్వహణ, భువన నిర్మాణ కార్మికులుగా పట్టుబడ్డ బాలలు, హోటల్లో బ్రాండ్ షాపుల్లో, తోపుడు బండ్లు, మురికివాడల్లో బాలల పట్ల వారి సంక్షేమ కోసం కృషిచేసిన వారిని మాత్రమే గుర్తించి క్షేత్రస్థాయిలో వారి సేవలను ఆయా శాఖల ద్వారా పునః పరిశీలన చేసి మాత్రమే నియమించాలి తప్ప రాజకీయాలు, ఉన్నతాధికారులు, నాయకుల అండదండలతో కమిటీల్లో చేరిన వారికి అవకాశం కల్పిస్తే నిజమైన అభ్యర్థులకు నష్టం జరిగి జిల్లాలో రాష్ట్రంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలకు ఆటం కాలు కలగడమే గాక క్షేత్రస్థాయి అనుభవం లేని వారికి అవకాశం కల్పిస్తే కేవలం డ్యూటీ మైండెడ్‌గా మిగిలి సమస్యలు అర్థం కాక తూతూ మంత్రంగా ఈ కమిటీలు కొనసాగే అవకాశాలు ఉంటాయి కాబట్టి ఇప్పటికైనా సరైన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వారు చదువు అనుభవం పనితో వారికి కలిగిన సామాజిక అవగాహన వంటివి పరిగణలోకి తీసుకొని, సామాజిక అర్హత గల సమాజ సేవకులను మాత్రమే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలో నియమించాలని క్షేత్రస్థాయిలో వివిధ సంస్థల్లో స్వచ్ఛందంగా పనిచేసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో అప్లై చేసుకున్న అభ్యర్థులు కోరుతున్నారు.

# అక్రమ నల్లమట్టి తవ్వకాలపై లోకాయుక్త ఆర్డర్‌ను అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి

**మక్తల్ అక్షిత ప్రతినిధి:**

మక్తల్ మండలంలోని రుద్రసముద్రం గ్రామ చెరువులో కాట్రేవుపల్లి రహదారి ఇరువైపులా ఉన్న ఇటుక బట్టీలతోపాటు ఆ




చుట్టుపక్కల ఉన్న మొత్తం ఇటుక బట్టలకు రుద్రసముద్రం గ్రామ చెరువు నుండే రాత్రి పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా నల్ల మట్టి తవ్వకాలు అధికంగా జరుగుతున్నాయి.

ఇట్టి నల్ల మట్టి తవ్వకా లకు కొంతమేరకు అనుమతులు తీసుకొని అదనంగా అక్రమంగా నల్ల మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఇట్టి విషయమై గతంలో 2022లో అక్రమ నల్లమట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా రైతులందరు గౌరవ లోకాయుక్తను ఆశ్రయించడం జరిగింది. ఇట్టి కేసులో గౌరవ లోకాయుక్త 2025 సెప్టెంబర్ 25న ఆర్డర్ నెంబర్ : 1293/2022/బి2 తదితీర్పు వెలువరిస్తూ తమ విచారణలో కొంతమంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ప్రాథమిక నిర్ధారణ జరిగింది.కావున పై అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియు ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా ఆరు నెలల్లో మళ్లీ గౌరవ లోకాయుక్త కు తెలియపరచాలని గౌరవ నారాయణపేట జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ ఆర్డర్‌ను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.గౌరవ లోకాయుక్త ఆర్డర్‌ను అమలు చేయకపోతే కోర్టు ధిక్కరణ క్రింద రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని తెలియజేస్తున్నాము.కావున అక్రమంగా వెలిసిన ఇటుక బట్టీలను వెంటనే తొలగించి మా పంట పొలాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.అలాగే మా ప్రాణాలను ప్రాణంగా పెట్టి వ్యవసాయానికి వెళ్ళవలసిన పరిస్థితిని అర్థం చేసుకొని ఇటుక బట్టీల యాజమాన్యా లపై కఠిన చర్యలు తీసుకొని,అక్రమ నల్లమట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.

# ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఖాదర్ బాబా



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా నియమితులైన ఎండి ఖాదర్ అలీ నిన్న ఖమ్మంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు ఉద్యోగులు అభిమానులు మరియు పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.

చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఎండి ఖాదర్ అలీ ని అభినందించి ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమర్తపు మురళి నాగండ్ల దీపక్ చౌదరి షౌకత్ అలీ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి కార్యక్రమాన్ని సమన్వయం చేసి బాధ్యతల స్వీకరణ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అఖిల్ భాస్కర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకుడు రాజు సంఘ కార్యదర్శి ఇమామ్ ఉద్యోగులు నవీన్ కుమార్ రోహిత్ శ్రీనివాసు శ్రీను బాబు నాగలక్ష్మి సుమలత రేణుక విజయ కుమారి తదితరులు నూతన చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఎండి ఖాదర్ అలీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు డిజిటల్ సదుపాయాలు ఆధునిక గ్రంథాలయసేవలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. గ్రంథాలయాలను కేవలం పుస్తకాల నిలయాలుగా కాకుండా విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. యువతలో పఠనాసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని గ్రంథాలయాల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ గ్రంథాలయ శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా పలువురు నాయకులు మరియు ఉద్యోగులు నూతన చైర్మన్‌కు శాలువాలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కుకునూరుపల్లి ఐటిఐ అడ్మిషన్ల కొరకు ఆహ్వానం..




**కుకునూరుపల్లి/కొండపాక అక్షిత ప్రతినిధి:**
కుకునూరుపల్లి మండల పరిధిలోగల ప్రభుత్వ ఐటిఐలో 25.05.2026 నుండి అడ్మిషన్లు ప్రారంభమవుతున్నాయని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు కొండపాక మండల ఎమ్మార్వో ఆఫీస్ నందు ఉచిత అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాల్సిందిగా కుకునూరుపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.

పూర్తి వివరాల కొరకు 8500465850 సంప్రదించాల్సిందిగా కోరారు.





# సిరిసిల్ల హైదరాబాద్ ప్రధాన రహదారిపై రైతుల ధర్నా

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిద్ధిపేట–హైదరాబాద్ ప్రధాన రహదారిపై రైతులు పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో రహదారిపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రైతుల ప్రధాన ఆవేదన ఏమిటంటే... ఇప్పటికే రెండు నెలలు దాటిపోయినా తమ ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయడం లేదని ఐకెపి కేంద్రాల వద్ద వేలాది క్వింటాళ్ల వరి ధాన్యం ఎక్కడికక్కడే పేరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి 90 శాతం వరకు కొనుగోళ్లు పూర్తి చేశామని చెబుతున్నారని, కానీ గ్రౌండ్ లెవెల్‌లో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా అనేక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అలాగే నిలిచిపోయిందని ఆరోపిస్తున్నారు. మరోవైపు వాతావరణ పరిస్థితులు కూడా రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఒకవైపు ఎండలు మండిపోతుండగా... మరోవైపు ఎప్పుడు వర్షాలు పడతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ధాన్యం తడిసిపోతుందేమోనని రైతులు క్షణక్షణం భయంతో గడుపుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ధాన్యం రంగు మారుతోందని, నాణ్యత తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు.

ఈ నిరసనకు బీజేపీ నాయకులు కూడా మద్దతు తెలిపారు. రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఒకవేళ వెంటనే ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయకపోతే... వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంటి ముందు ధాన్యంతో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ తమ ఆందోళన చేస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే రైతులు మాత్రం ధాన్యం కొనుగోళ్లపై స్పష్టమైన హామీ వచ్చే వరకు వెనక్కి తగ్గేది లేదని చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందని పలు మండలాల్లో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి మరింత పెరుగుతోంది.



## నూతన గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబాకు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ గ్రామీణ వైద్యులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండి ఖాదర్ బాబాకి మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఆర్ గార్డెన్‌లో అభినందన సభ కార్యక్రమంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ జిల్లా అధ్యక్షులు షేక్ హసన్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీరుద్దీన్ జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జానీ మియా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ మన్సూర్ అలీ జాయింట్ సెక్రెటరీ ఆశ ఉపాధ్యక్షులు ఖాసిం చాంద్ పాషా అమీర్ శ్రీరామ్ గిరి జానీ ఖలీల్ సొందు మియా ఖాజా మియా రహీం ఇమామ్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు

## ఫుడ్ మేళాను ప్రారంభించిన కలెక్టర్

### మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలో నిర్వహిస్తున్న మహిళా





వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు నిర్వహించిన ఫుడ్ మేళాను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం, భద్రత మరియు పోషకాహారంపై పలు సూచనలు చేశారు. అనంతరం మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. మేళాలో తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించేలా మహిళలు తయారు చేసిన వంటకాలను పరిశీలించి, వాటి తయారీ విధానం, పోషక విలువల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎనీమియా మరియు స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ పరీక్షలకు 25 మంది గర్భిణీలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, డీఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, సీడీపీవోలు వెంకటరమణ, శైలజ, స్వరాజ్యం, యామిని, మహిళా సాధికారత బృందం, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.